నేడు మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

ఖమ్మం వ్యవసాయం, జూన్ 25: జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో బుధవారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూవో) కే.రాంగోపాల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటలకు ఖమ్మంలో సర్దార్ పటేల్ స్టేడియం నుంచి ర్యాలీ ప్రారంభమై లకారం ట్యాంక్‌బండ్ వద్దకు చేరుకుంటుందని వివరించారు. నగరవాసులు, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

మలినాథ ఆలయానికి రూ.1.25 లక్షలు విరాళం

బోనకల్లు, జూన్ 25: మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామంలో ఉన్న శ్రీమలినాథ మహానాగ ఆలయానికి గ్రామానికి చెందిన మండేపూడి వెంకటేశ్వర్లు, కస్తూరి దంపతులు, వారి కుటుంబసభ్యులు రూ.1.25 లక్షలను విరాళంగా అందజేశారు. యన్నంశెట్టి సుబ్బారావు, బోయినపల్లి వెంకటేశ్వర్లు, మండేపూడి శివకళ్యాణ్, లలిత, హర్షిక, కేయ, తన్నీరు రామారావు పాల్గొన్నారు.

నేడు వెదురు సరుగుడు చెట్ల వేలం

కూసుమంచి, జూన్ 25: మండలంలోని చేగొమ్మ గ్రామంలోని ప్రభుత్వ ఉద్యానవనంలోని వెదురు, సరుగుడు చెట్లకు బుధవారం వెలం నిర్వహిస్తున్నట్లు ఉద్యాన వన అధికారి అపర్ణ మంగళవారం తెలిపారు. వివరాలకు ఫోన్ 8977714104ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

మధిర ఫైర్ ఆఫీసర్‌గా బాలకృష్ణ

మధిర, జూన్ 25: మధిర ఫైర్ ఆఫీసర్ టీ.బాలకృష్ణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మధిర నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసిన ఫైర్‌స్టేషన్‌కు ఈ పోస్టును నియమించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఫైర్‌స్టేషన్ అధికారి మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఫైర్‌స్టేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బచ్చోడుతండా కార్యదర్శి విధులకు డుమ్మా

నెల రోజులుగా నిలిచిపోయిన పాలన

ఉన్నతాధికారులకు ఎంపీడీవో నివేదిక

బచ్చోడుతండా గ్రామ పంచాయతీ కార్యాలయం

తిరుమలాయపాలెం, జూన్ 25: మండలంలోని బచ్చోడుతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసన్నకుమార్ నెల రోజులు విధులకు హాజరుకావడం లేదు. ఎలాంటి అనుమతి, సెలవు తీసుకోకుండానే విధులకు డుమ్మా కొట్టాడు. ఎంపీడీవో, ఎంపీవోలు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదు. దీంతో పంచాయతీలో ప్రజాపాలన నిలిచిపోయింది. వివిధ రకాల పనుల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్థంగా మారింది. గతంలోనూ ఈ పంచాయతీ కార్యదర్శిపై పలు రకాల ఆరోపణలున్నాయి. అయిన మండలస్థాయి అధికారులు చర్యలేమీ తీసుకోకపోవడంతో శాశ్వతంగా విధులకే గైర్హాజరయ్యాడు. ఈ విషయమై ఎంపీడీవో శేషాద్రిని వివరణ కోరగా అతడు విధులకు గైర్హాజరయిన మాట వాస్తవమేనని, తమకు ఎలాంటి సమాచారం అనుమతి లేకుండానే జూన్ 2వ తేదీ నుంచి విదులకు రావడం లేదని వివరించారు. అతనిపై జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. రఘునాధపాలెం పంచాయతీ కార్యదర్శి వెంకటరమణకు బచ్చోడుతండ పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

సోషల్ మీడియా వదంతులు నమ్మొద్దు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పెనుబల్లి, జూన్ 25 : రైతుభరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాలపై సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మొద్దని, రైతులకు అన్నివిధాల న్యాయం చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నియోజకవర్గ స్థాయి రైతునేస్తం(వీడియో కాన్ఫరెన్స్) కల్లూరు మండలం కొర్లగూడెం రైతువేదికలో మంగళవారం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో రైతుభరోసా పథకంపై రైతుల అభిప్రాయాలు సేకరించడం జరుగుతుందని, రైతు భరోసా ఏ విధంగా అందించాలని, రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందని చర్చించారు. 5 నుంచి 10 ఎకరాల వరకు రైతుభరోసా అందించాలని, కొంతమంది రైతులు తెలపగా కౌలుచేసే రైతులకే తప్పనిసరిగా రైతుభరోసా అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు అన్నివిధాల ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతుందని, రైతులకు అందించే ప్రతి పథకం ఆచితూచి ముందుకు అడుగు వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు ఏడీఏ యు.నరసింహారావు, పెనుబల్లి ఏవో ప్రసాదరాజు, కల్లూరు ఏవో రూప, తల్లాడ ఏవో తాజుద్దీన్, సత్తుపల్లి ఏవో వై.శ్రీనివాసరావు, వేంసూరు ఏవో రామ్మోహన్‌రావు, రైతులు పాల్గొన్నారు.

రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

బేషరతుగా రుణమాఫీ అమలు చేయాలి

తిరుమలాయపాలెం, జూన్ 25: ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కమిటీ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.రాజేంద్రప్రసాద్, గొర్రెపాటి రమేష్, పోలెపొంగు నాగయ్య, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైన్స్ షాపులను మార్చాలి

మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు అతి సమీపంలో ఉన్న వైన్ షాపులను ఊరుబయటకు తరలించాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. నాయకులు కొమ్ము పుల్లయ్య, నాగేశ్వరరావు, నాగరాజు పాల్గొన్నారు.

'విజయ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ'

కొణిజర్ల,, జూన్ 25 : మండలంలోని తనికెళ్ల విజయ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు సోమవారం విడుదలైన బీటెక్ ఫైనల్ ఇయర్ పరీక్షా ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు. జేఎన్‌టీయూహెచ్ పరిధిలో 90 శాతం పైగా ఉత్తీర్ణత శాతాన్ని సాధించి జిల్లాలోనే అత్యధిక పర్సంటేజ్‌ను సాధించారు. ఎం.ఎస్తేర్, బీ.కల్పన, జీ.మహేశ్, కే.లావణ్య, ఎస్.రజిత, కే.అజయ్, ఎస్.శ్రావ్య, వీ.ఆనందిని అత్యధిక జీపీఏలు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల వైస్‌చైర్‌పర్సన్ పీ.విజయలక్ష్మీ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ.జాన్‌బాబు, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.చిన్నయ్య, వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.

'ప్రభుత్వాలు మారుతున్నా ప్రాజెక్టులు కావడం లేదు'

మాట్లాడుతున్న బొంతు రాంబాబు

కారేపల్లి, జూన్ 25 : ప్రభుత్వాలు మారుతున్నా సాగునీరు అందించే ప్రాజెక్టులు సకాలంలో పూర్తికావడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లిలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రాజెక్టులు, పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అనంతరం ప్రాజెక్టు పక్కన పెట్టడం, పథకాలను అమలుపై కొర్రీలు పెట్టడం పాలకులకు పరిపాటిగా మారిందన్నారు. వ్యవసాయం చేస్తున్న ప్రతిరైతుకు, కౌలురైతుతో సహా రైతుభరోసా రూ.15 వేలు అందించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, బాణోత్ బన్సీలాల్, పండగ కొండయ్య, ముండ్ల ఏకాంబరం, కుర్సం శ్రీను, పాపిన్ని నాగేశ్వరరావు, అజ్మీర శోభన్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రైవేట్ విద్యార్థుల ప్రతిభ

వైరాటౌన్, జూన్ 25 : ఈ నెల 24వ తేదీన ప్రకటించిన ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఓ ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్.కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పీవో లింగారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

వైరాటౌన్, జూన్ 25 : పట్టణంలోని పెన్షనర్ల భవన్‌లో నివసిస్తున్న అనాథ వృద్ధ మహిళలకు కొత్తూరు వెంకటరమణ, సులోచన దంపతులు నూతన వస్త్రాలు, రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పైడిపల్లి సత్యనారాయణ, టీవీ.కృష్ణయ్యసూరి, ఎన్.పెంటయ్య, షేక్ వలీజాన్, చల్లా కృష్ణారావు, ఎస్.వెంకటేశ్వరరావు, జి.సుబ్బయ్య, కె.పురుషోత్తంరావు పాల్గొన్నారు.

పల్లెల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం

వీఎం బంజర సెంటర్‌లో పేరుకుపోయిన చెత్త

పెనుబల్లి, జూన్ 25 : ప్రజారోగ్యానికి పల్లెల పరిశుభ్రతే ముఖ్యమని మాజీ సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రత్యేక వాహనాలతో చెత్తను తొలగించారు. కానీ నేడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఎక్కడి చెత్త అక్కడే కుప్పలు, కుప్పలుగా పేరుకుపోవడంతో గ్రామాల్లో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పారిశుధ్యంపై దృష్టిసారించకపోవడంతో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌లకు కీలక బాధ్యతలు అప్పగించి ప్రజారోగ్యంపై దృష్టిసారించాలని ఆదేశించడంతో సర్పంచ్‌లే చెత్తాచెదారాన్ని ట్రాక్టర్ల ద్వారా తొలగించారు. నేడు ఆ పరిస్థితి లేకపోవడంతో ఖాళీ ప్రదేశాలన్ని డంపింగ్‌యార్డులా దర్శనమిస్తున్నాయి. ప్రత్యేక అధికారుల పాలనలో అదోగతి పాలైనట్లు గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయి.

నేటి నుంచి ఆర్టీసీ కౌంటర్లలో జర్నలిస్టుల బస్‌పాస్‌లు

మామిళ్లగూడెం, జూన్ 25: జిల్లాలోని జర్నలిస్టులు తమ రాయితీ బస్‌పాస్‌లను ఆర్టీసీ బస్టాండ్లలో ఉన్న బస్‌పాస్ కౌంటర్ల నుంచి నేరుగా పొందాలని టీజీఎస్‌ఆర్టీసీ పీఆర్‌వో మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్రిడేటెడ్ జర్నలిస్టుల రాయితీ బస్‌పాస్‌ల దరఖాస్తులను సాంకేతిక కారణాల వల్ల ఆన్‌లైన్ ద్వారా స్వీకరించడం లేదని తెలిపారు. అందువల్ల బుధవారం (ఈ నెల 26) నుంచి జర్నలిస్టులు తమ సమీపంలోని బస్‌పాస్ కౌంటర్లకు నేరుగా వెళ్లి పాస్‌లు తీసుకునే సౌకర్యాన్ని ఆర్టీసీ కల్పించినట్లు చెప్పారు. అక్రిడిటేషన్ కార్డును, పాత బస్‌పాస్‌ను చూపించి కొత్త బస్‌పాస్‌ను పొందవచ్చునని వివరించారు.

నేడు జమలాపురం ఆలయ హుండీ లెక్కింపు

ఎర్రుపాలెం, జూన్ 25: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను ఈ నెల 26న లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కే.జగన్మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన సిలబస్‌పై అంగన్‌వాడీలకు శిక్షణ

ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

ముదిగొండ, జూన్ 25: మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిలబస్‌పై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. చిన్నారులు క్రమశిక్షణ, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం, చిన్నారుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. తరువాత విద్యాబోధనంపై ప్రతిజ్ఞ చేశారు. సీడీపీవో కమలప్రియ, ట్రైనర్ షాకీరా, సూపర్‌వైజర్ సావిత్రి, రాజకుమారి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని దేశం నుంచి తరిమెయ్యాలి

సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు

మాట్లాడుతున్న పొన్నం వెంకటేశ్వరరావు

చింతకాని, జూన్ 25: కేంద్రంలోని అధికార బీజేపీని దేశం నుంచి తరిమెయ్యాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు మంగళవారం అన్నారు. మండలంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని జాతీయస్థాయిలో ఉద్యమాలు నిర్వహిస్తామని, దేశానికి బీజేపీతో ప్రమాదం పొంచి ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో మడుపల్లి గోపాలరావు, వత్సవాయి జానకిరాములు, తూములూరి సత్యం, పులి యజ్ఞనారాయణ, నన్నక కృష్ణమూర్తి, కాటబత్తిన వీరబాబు, ఉపేందర్, గడ్డం రమణ, రాము పాల్గొన్నారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

బీజేపీ రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోద్‌రావు

మాట్లాడుతున్న తాండ్ర వినోద్‌రావు

మధిర, జూన్ 25: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోద్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు మాసాలు అయినప్పటికీ పథకాలు అమలు చేయడంలో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. సమావేశంలో మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి ఏలూరి నాగేశ్వరరావు, చిలివేరు సాంబశివరావు, బాపట్ల రమేష్, రామిశెట్టి నాగేశ్వరరావు, చావా కిరణ్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు

కొణిజర్ల, జూన్ 25 : లయన్స్‌క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా గవర్నర్ సీహెచ్‌వీ.శివప్రసాద్ చేతుల మీదుగా కొణిజర్ల పంచాయతీకు రూ.80 వేలు విలువ చేసే ఫ్రీజర్‌ను అందజేశారు. కళావతికి రూ.9,500 నగదు, పల్లిపాడు సర్కిల్‌లోని 27 అంగన్‌వాడీ సెంటర్లకు గిన్నెలు, స్పూన్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రోజారమణి, లగడపాటి ప్రభాకర్, డీసీసీ.రావు, టీ.కృష్ణారెడ్డి, హనుమంతరావు, జీ.జనార్ధన్‌రావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మోడల్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

కారేపల్లి, జూన్ 25 : మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ.అక్తర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీతో పాటూ ఎంఈసీలలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రవేశాలు కావాల్సిన విద్యార్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 27న ఉదయం పది గంటలకు కళాశాలకు హాజరుకావాలన్నారు. పదో

రైతుబంధు, రుణమాఫీ అందరికీ వర్తింప జేయాలి

కొణిజర్ల, జూన్ 25 : రాష్ట్రంలోని రైతాంగానికి నిబంధనలు లేకుండా రైతుబంధు, రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తనికెళ్ల రైతువేదికలో రైతు భరోసా విధానాలు, నూతన నిబంధనలు, పరిమితులకు సంబంధించి రైతాంగం నుంచి ప్రభుత్వ అభిప్రాయ సేకరణలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. నిబంధనలు లేకుండా సాగుచేసే రైతులందరికీ రుణమాఫీ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా వెంకటేశ్వరరావు, ఏడీఏ శ్రీనివాస్, ఏవోలు దొడ్డిగర్ల బాలాజీ, పవన్, నరసింహారావు, ఉమామహేశ్వరరావు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ బీటెక్ ఫలితాల్లో సాయిస్ఫూర్తి విద్యార్థుల హవా

సత్తుపల్లి, జూన్ 25 : జేఎన్‌టీయూ హైదరాబాద్ బీటెక్ నాల్గవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలను మంగళవారం ప్రకటించారు. ఈ ఫలితాల్లో మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రగామిగా నిలిచారని కళాశాల ఈసీ విభాగాధిపతి డాక్టర్ పాముల శేఖర్‌బాబు తెలిపారు. ఈఈఈలో పసుపులేటి దుర్గాప్రసాద్ 9.3, భర్మావోతు ప్రకాశ్ 9.1, మెకానికల్ ఇంజినీర్లు మైసాక్షి వినోద్ 8.1, పోతురాజు నరేంద్ర 7.9, ఈసీఈలో కొడుమూరి నీరజ 9.4, ఆరేపల్లి త్రివేణి 9.3, సీఎస్ఈలో అడపా నవ్యమాధురి 8.7, అవిరినేని సుష్మ 8.5, సీఎస్ఎంలో నాళ్ల అమృష్ 9.1, క్షత్రియ భారతి 8.7 సెమిస్టర్ గ్రేడ్ పాయింట్లతో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. వీరిని కళాశాల చైర్మన్, హెట్రో అధినేత, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, కళాశాల ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషారత్నకుమారి, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, అన్ని విభాగాల హెచ్‌వోడీలు అభినందించారు.

ఆర్ఎంపీలపై దాడులు ఆపాలి: హసన్

రఘునాథపాలెం, జూన్ 25: పేదలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి వైద్య సేవలను అందించే ఆర్ఎంపీలపై దాడులను ఆపాలని తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్ అధికారులను కోరారు. ఖమ్మంలోని తమ సంఘం కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవా దృక్పథంతో పనిచేస్తున్న ఆర్ఎంపీలను నకిలీ డాక్టర్లుగా సంబోధిస్తుండడం విచారకరమని అన్నారు. ఎన్ఎంసీ, ఐఎంఏలు తమపై దాడులకు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎంపీలు కూడా ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, దాడులకు అధైర్యం చెందవద్దని సూచించారు. సంఘం బాధ్యులు షేక్ జానీమియా, షేక్ నజీరుద్దీన్, బాబూ సాహెబ్, అఫ్జల్‌మియా, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

ముదిగొండ, జూన్ 25: ఆర్థిక ఇబ్బందులతో తల్లీకొడుకు ఆత్మహత్యకు పాల్పడగా తల్లి మృతిచెందగా చికిత్స పొందుతున్న కొడుకు మంగళవారం మృతిచెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల.. రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామానికి చెందిన కొనతాల నర్సమ్మ (55), కుమారుడు శేషగిరి (36) మండలంలోని సువర్ణాపురం గ్రామ శివారులో ఆదివారం మధ్యాహ్నం పురుగుమందు తాగారు. స్థానికులు ఖమ్మంలోని ఓ ఆస్పత్రికి తరలించగా సోమవారం నర్సమ్మ మృతిచెందగా ఆమె కుమారుడు శేషగిరి మంగళవారం ఉదయం మృతిచెందాడు. కుటుంబ కలహాలతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు..

మధిర, జూన్ 25: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని రాయపట్నం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కంచేటి అప్పయ్య (40) సోమవారం అర్ధరాత్రి సమయంలో మధిర నుంచి రాయపట్నం వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఓ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అప్పయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. ఆర్.కే.ఫౌండేషన్ రెస్క్యూ టీం సహకారంతో పోలీసులు మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో వ్యక్తి..

తిరుమలాయపాలెం, జూన్ 25: మండలంలోని పిండిప్రోలుకు చెందిన ఊడుగుల కృష్ణమూర్తి(45) మంగళవారం బెంగుళూరులో గుండెపోటుతో మృతిచెందాడు. కృష్ణమూర్తి బెంగుళూరులో ఏరోనాటికల్‌లో డిప్యూటి మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఆయనకు భార్య శిరీషా, ఇద్దరు కుమార్తెలున్నారు. భార్య, పిల్లలు ఖమ్మంలో ఉంటుండగా కృష్ణమూర్తి బెంగుళూరులో ఉంటూ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఇంట్లో ఉన్న సమయంలో ఆయనకు గుండెపోటు రావడంతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

కారేపల్లి, జూన్ 25 : పేకాట స్థావరంపై మంగళవారం పోలీసులు దాడి చేసి ఆరుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కారేపల్లి గేట్ కారేపల్లి శివారులో నిర్మానుష్యమైన ఒక షెడ్డు కింద ఖమ్మం నుంచి వచ్చిన కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్సు, స్థానిక పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.12,360 నగదు, 5 సెల్‌ఫోన్లు, మూడు కార్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చింతకానిలో...

చింతకాని, జూన్ 25: మండల పరిధిలోని వందనం గ్రామ శివార్లలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పక్కా సమాచారంతో చింతకాని ఎస్సై షేక్ నాగుల్‌మీరా ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న సుధాకర్, శివకృష్ణ, భాస్కర్ నుంచి రూ.3300 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **మేడే గోపాలరావు,** S/o: **మేడే జాలయ్య, వయస్సు :** 34సం||లు, **వృత్తి:** వ్యాపారం, **నివాసం:** ఇ.నెం. 7-37, కారాయిగూడెం గ్రామం, పెనుబల్లి మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిష్ట్రారు మరియు జిల్లా, పరిషత్ ఖమ్మం, పెనుబల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిష్ట్రారు వారి ఇలాకా అడవిమల్లేల గ్రామపంచాయితీ అడవిమల్లేల గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా లంకాసాగర్ గ్రామములోని ఉన్న ఖాళీ నివేశన స్థలము సర్వే నెం. 83/ఇ/1/అ/2/2/2 మింజుమలే 242 చ||గ|| **డాక్యుమెంట్ నెం. 391/2024,** స్థలమునకు సరియగు 202.342 చ||మీ|| కొలతలు మరియు హద్దులు : **తూర్పు :** మాళోత్ రాజేశ్వరి గారి స్థలము (ఆస్తి కొలత 52 అడుగులు), **దక్షిణము :** మందారపు అశోక్ గారి స్థలము (ఆస్తి కొలత 42 అడుగులు), **పడమర :** అమ్మినవారి మిగులు స్థలము (ఆస్తి కొలత 52 అడుగులు), **ఉత్తరము :** గ్రామపంచాయితీ రోడ్డు (ఆస్తి కొలత 42 అడుగులు).
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **వణుకూరి బాల,** W/o : **వణుకూరి సత్యనారాయణ రెడ్డి, వయస్సు :** 50 సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 3/14/3, మసీదు రోడ్డు, సత్తుపల్లి మున్సిపాలిటి, సత్తుపల్లి, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 4 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిష్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిష్ట్రారు వారి ఇలాఖా, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి మున్సిపాలిటి పరిధిలో సత్తుపల్లి రెవిన్యూ రికార్డు దాఖలా మసీదు రోడ్డు నుండి వెళ్ళు సందు రోడ్డులో గల నివేశన స్థలము సర్వే నెం. 160/ఉ/అ మింజుమలే 212 చ||గ||లకు సరియగు 133.570 చ||మీ||లు **డాక్యుమెంట్ నెం. 1962/2011,** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: **తూర్పు :** ధనమరెడ్డి కనకరత్నం గారి ఇల్లు, (ఇ.నెం. -2-89), **పడమర :** విక్రయపరచిన వారి ఇల్లు (ఇ.నెం. 2-80 టూ 81), **ఉత్తరం :** నూనె బాపనరావు గారి స్థలము, **దక్షిణం :** మున్సిపాలిటీ రోడ్డు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **పెంకె జితేంద్ర,** S/o : **సాంబశివరావు, వయస్సు :** 34 సం||లు, **వృత్తి :** ప్రవేటు ఉద్యోగి, **నివాసం :** రామానగరం గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 4 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిష్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిష్ట్రారు వారి ఇలాకా, సత్తుపల్లి మండల పరిషత్, రామానగరం గ్రామ పంచాయితి, బేతుపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా రామానగర గ్రామంలో వున్న 350 చ||గ||లు నివేశన స్థలము మరియు అందు నిర్మించియున్న ఇ.నెం. 3-62, అసెస్మెంట్ నెం. 262 గల ఎ.సి.సి. రేకుల ఇల్లు, లెట్రిన్ – బాత్‌రూమ్, మంచి నీటి పంపు, కరెంటు సర్వీసు యుక్తముగా, **డాక్యుమెంట్ నెం. 926/2024,** గల ఆస్తికి హద్దులు : **తూర్పు :** గ్రామ పంచాయితీ రోడ్డు, ఆస్తి కొలత 42.6 అడుగులు, **దక్షిణం :** పిల్లి జయకుమార్ గారి ఇల్లు, ఆస్తి కొలత 76.6 అడుగులు, **పడమర :** వేల్పుల కళావతి గారి ఇల్లు, ఆస్తి కొలత 37.6 అడుగులు, **ఉత్తరం :** వేల్పుల కళావతి గారి ఇల్లు, ఆస్తి కొలత 81.3 అడుగులు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1**వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **తాడిశెట్టి ఉపేంద్ర,** S/o : **కృష్ణయ్య, వయస్సు :** 39 సం||లు, **వృత్తి :** వ్యాపారము, **నివాసం :** ఇ.నెం. 12-3-158/183/A/1, దానవాయిగూడెం కాలనీ, ఖమ్మం నగరము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా అష్యూరెన్సుల రిజిష్ట్రారు మరియు ఖమ్మం జాయింట్ సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం అర్బన్ మండలము, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని, దానవాయిగూడెం కాలనీ నందు గల A.C. Sheet Roof House, ఖాళీ స్థలము యుక్తముగా గల మునిసిపల్ H.No. 12-3-158/183/A/1 (Old H.No. 3-158/183/A/1)నకు (Property Tax Assessment No: 1106080797) చెందిన ఖాళీ స్థలము మొత్తం విస్తీర్ణము. 84-33 చ||గ||లు = 70-51 చ||మీ||లు, నిర్మాణ వైశాల్యము. A.C. Sheet Roof House (Including Toilets) : 475-46 Sq.Fts., మరియు అందుగల ఫిక్చర్స్, ఎల్క్ట్రికల్ ఫిట్టింగ్స్, శానిటరీ సహితముగా **డాక్యుమెంట్ నెం. 4258/2024,** గల స్థలమునకు హద్దులు : **తూర్పు :** Municipal Corporation Road, **పడమర :** House of G.Nageswara Rao, **ఉత్తరం :** Open Place of Others, **దక్షిణం :** House of Ch.Aruna, H.No. 12-3-158/184.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **వణుకూరి బాల,** W/o : **వణుకూరి సత్యనారాయణ రెడ్డి, వయస్సు :** 51 సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 3/14/3, మసీదు రోడ్డు, సత్తుపల్లి మున్సిపాలిటి, సత్తుపల్లి, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 4 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిష్ట్రార్ మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిష్ట్రార్ వారి ఇలాఖా, సత్తుపల్లి మున్సిపాలిటి, సత్తుపల్లి రెవిన్యూ రికార్డు దాఖలా మసీదు రోడ్డులో గల నివేశన స్థల సర్వే నెం. 160/ఉ/అ అప్‌డేట్ కాబడిన సర్వే నెం. 160/ఉ/అ/2 మింజుమలే 272.25 చ||గ|| స్థలమునకు సరియగు 227.633 చ||మీ||ల స్థలము మరియు అందు నిర్మించియున్న -2-80 టూ 81 నెంబరు గల ఆర్.సి.సి. పాత ఇల్లు (540 Sft), ముందు వైపున పోర్టుకో (175.2 Sft), ఆర్.సి.సి. లెట్రిన్‌బాత్రూమ్స్ (98 Sft) కరెంటు సర్వీసు కనెక్షన్ (34201-06288, 34201-10438) మున్సిపాలిటి మంచి నీటి పంపు, బోరు మోటారు, యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 719/2023,** గల ఆస్తికి హద్దులు : **తూర్పు :** క్రయంపొందిన వారి స్థలము, **పడమర :** వేముపలపల్లి శ్రీనివాసరావు గారి స్థలము, **ఉత్తరం :** నూనె బాపనరావు గారి స్థలము, **దక్షిణం :** మున్సిపాలిటి సి.సి.రోడ్డు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **షేక్ ఖాసీం** S/o: **షేక్ బడే సాహెబ్, వయస్సు :** 44సం||లు, **వృత్తి:** వ్యాపారం, **నివాసం:** ఇ.నెం. 7-104, రాజాబాపయ్య హాస్పిటల్ రోడ్, సత్తుపల్లి టౌన్ మరియు మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిష్ట్రారు మరియు జిల్లా, పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిష్ట్రారు వారి ఇలాకా, పెనుబల్లి మండలం, అడవిమల్లేల గ్రామపంచాయితీ అడవిమల్లేల గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా అడవిమల్లేల గ్రామములోని ఉన్న ఖాళీ నివేశన స్థలము సర్వే నెం. 83/ఇ/1/అ/2/2/2/1, మింజుమలే 242 చ||గ|| **డాక్యుమెంట్ నెం. 442/2024,** స్థలమునకు సరియగు 202.342 చ||మీ|| కొలతలు మరియు హద్దులు : **తూర్పు :** మేడే గోపాలరావు గారి స్థలము (ఆస్తి కొలత 52 అడుగులు), **దక్షిణము :** మందారపు అశోక్ గారి స్థలము (ఆస్తి కొలత 42 అడుగులు), **పడమర :** తెలి వెంకటేశ్వరరావు గారి స్థలము, (ఆస్తి కొలత 52 అడుగులు), **ఉత్తరము :** గ్రామపంచాయితీ రోడ్డు (ఆస్తి కొలత 42 అడుగులు).
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **గుంజా నాగరాజు** S/o: **కృష్ణయ్య (లేటు), వయస్సు :** 44సం||లు, **వృత్తి:** వ్యవసాయం, **నివాసం:** ఇ.నెం. 2-96, మెయిన్ రోడ్, బిసి కాలనీ, కల్లూరు గూడెం గ్రామం, వేంసూరు మండలం,ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిష్ట్రారు మరియు జిల్లా, వేంసూరు మండల పరిషత్,సత్తుపల్లి సబ్ రిజిష్ట్రారు వారి ఇలాకా, కల్లూరుగూడెం గ్రామపంచాయితీ కల్లూరుగూడెం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా కల్లూరుగూడెం గ్రామములో మెయిన్ రోడ్డుకు ఆనుకొని వున్న నివేశన స్థలము సర్వే నెం. 269/ఆ/అ/1/1/2, మింజుమలే 575 చ||గ|| **డాక్యుమెంట్ నెం. 952/2024.** అందులో నిర్మించివున్న ఇంటి నెం. 2-96, నెంబరు గల ఇల్లు (602SFT) యల్.బి. ముందు వైపురేకుల వసార (387 SFT) కరెంటు సర్వీసు నెంబరు : 34323-0028, మంచినీటి పంపు కనెక్షన్, ప్రహరీ గోడలు యుక్తముగల వున్న ఆస్తికి హద్దులు : **తూర్పు :** స్వంత భూమి, **పడమర :** తాళ్ళూరి గురవయ్యగారి ఇల్లు & స్థలము, **ఉత్తరం :** గుంజా రాములు గారి ఇల్లు & స్థలము, **దక్షిణము :** మర్లపాడు టు తిరువూరు ఆర్ & బి రోడ్డు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616